# లోక విద్యా ప్రపంచం

పక్షపత్రిక

లోకవిద్యాధరుల గొంతు

సంపుటి-1, సంచిక-12 1 ఆగస్టు - 2014 సంపాదకుడు & ప్రచురణ కర్త : టి. నారాయణ రావు వెల. రూ. 2


## మనమేం కోల్పోతున్నాం?

50-60 సం॥ క్రితం అందరి ఇళ్ళల్లోనూ, కొండపల్లి ఆటబొమ్మలుకనిపించేవి. వాటిని ఈ రోజు డాలర్ సంపాదించే పరిశ్రమంగా చేయడంతో మన పిల్లలకు కొండపల్లి బొమ్మలను వీడియోలో చూపించాల్సిన పరిస్థితి వచ్చింది.

తీర ప్రాంతంలో సం॥లో ఒక రుతువులో ఎవరింటికి వెళ్ళినా టైగర్‌రొయ్యలు, చందువా, సొర, పండుకప్పలతో సుష్టుగా భోజనం పెట్టేవారు. ఈరోజు అదే ఇళ్ళల్లో కోడిగుడ్డు కూర, మాంసంకూర పెట్టగలుగుతున్నారు కానీ ఖరీదైన పై చేపలను, రొయ్యలను తినడం ఆపేసారు. ఎందుకంటే అంతర్జాతీయ మార్కెట్లో దీనికి డాలర్లొస్తున్నాయి.

ప్రతి కుటుంబంలోనూ ఏదో ఒకరకమైన పాల ఉత్పత్తులు పాలు, నెయ్యి, పెరుగు, మజ్జిగ, పాలకోవా ఇతర పిండివంటలు చేసి పౌష్టికాహారం పిల్లలకు పెట్టేవారు. ఈ రోజు వీరంతా డైరీ ఫారాలకి పాలు అమ్మడంతో గ్రామీణ ప్రాంతాలలో పాల ఉత్పత్తుల వినియోగం తగ్గిపోయింది.

చిన్న, పెద్ద, ధనిక, బీద ప్రజలంతా ఏదో ఒక సందర్భంలో ధర్మవరం, గద్వాల, పోచంపల్లి, మంగళగిరి, ఉప్పాడ చీరలు ప్రతి ఒక్కరు ధరించేవారు. ఈ రోజు బట్ట ఉత్పత్తి చేసేవారితో సహా గ్రామీణ ప్రజలందరూ కృత్రిమ మిల్లు చీరలకు ఎగబడుతున్నారు. ఎందుకంటే పై చీరలకు విదేశాల్లోనూ, గొప్పధనవంతుల ఇళ్లలోనూ మంచి గిరాకీ వుంది కనుక.

ఉగాదికి ముందే గ్రామాల్లో అందరి ఇళ్ళలోనూ మామిడికాయలు కన్పించేవి. ఆఖరికి ఈ మామిడి కాయలకు సూపర్ మార్కెట్లకు వేస్తే మంచి ధర వస్తుందని స్థానికంగా వినియోగంతగ్గించేశారు.

ఈ రోజు టమాట ఉత్పత్తిచేసే రైతుల ఇండ్లల్లో టమాటాలు తినడంలేదు. కారణం దేశవ్యాప్తంగా 70 రూ. నుండి 100 రూ॥లు దాకా ధర పలకడమే.

గ్రామంలో అందరి ఇండ్లల్లో టేకు కుర్చీలు, మంచాలు, ద్వారబంధాలు వుండేవి. వాటిస్థానంలో మారుజాతి ఫర్నిచర్, ప్లాస్టిక్ ద్వారబంధాలు వచ్చాయి. కారణం టేకుకు విదేశాల్లో, నగరాల్లో మంచిధర పలకడమే.

ఇలా చెప్పుకొంటూపోతే ఈ రోజు గ్రామీణ వ్యవస్థలో మనం తినే తిండి, కట్టే బట్ట, ఉండే ఇల్లు, ప్రయాణించే వాహనం, వాడేపాలు, కొనేకూరలు అన్నీ కూడా మార్కెట్ ధరలపైనే ఆధారపడుతున్నాం. అంటే ఉత్పత్తి దారుడు తన ఉత్పత్తులపై అధికారం కోల్పోయాడు. మన వినియోగాన్ని ఎవరో నియంత్రిస్తున్నారు. దీనికి ప్రత్యామ్నాయం స్థానిక మార్కెట్లు, స్థానిక ఉత్పత్తుల వినియోగం, స్థానిక ప్రజలమధ్య సత్సంబంధాలు, స్థూలంగా స్థానిక పరిపాలనే. ఈ సంచికలోవ్యాసాలన్నీ ఈ ఆలోచనలో భాగమే.

- టి. నారాయణరావు

## లోకవిద్యాధర సమాజం ఐక్యత - ఈనాటి ఆవశ్యకత

గత కొన్ని దశాబ్దాలుగా తరచుగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణా, మహారాష్ట్రలలో రైతుల ఆత్మహత్యలు జరుగుతూ ఉండడం మనకు తెలుసు. ఈ మధ్యకాలంలో గుజరాత్‌లో కూడా రైతుల ఆత్మహత్యలు జరిగాయి. చేనేత వృత్తిదారులు, రైతులు లోకవిద్యాధర సమాజంలో అధికశాతం ప్రజలుగా వున్నారు. ఇతర వృత్తిదారులు కమ్మరి, కుమ్మరి, మేదర్లు, దర్జీలు, చెప్పులుకుట్టేవారు, చాకళ్ళు, కంసాలులు, వడ్రంగి, మంగలి, తాపీమేస్త్రీలు తదితరులు సాంప్రదాయమైన వృత్తులు చేయడం మానివేసి పట్టణాల్లో నిరుద్యోగ సైన్యంలో చేరిపోతున్నారు లేదా చిరుద్యోగాల్లో చేరుతున్నారు. ఉత్పత్తిదారులైన కమ్మరి, కుమ్మర్లు, బంగారుపనివారు వారి వృత్తిని చేయలేక వదిలివేస్తున్నారు. భారీ పరిశ్రమ వర్గాలు కుండలకు బదులు ప్లాస్టిక్ బిందెలు రావడం, వ్యవసాయ ఆధార పనిముట్లు, ఆభరణాలు యంత్రాలపై ఉత్పత్తి చేయడంతో వీరంతా వృత్తి చేయలేని స్థితి వుంది. వడ్రంగులు భవన నిర్మాణాలలో, ఇళ్ళలో ఫర్నిచర్ నిర్మాణంలోకి మారారు.

జనాభాలో లోకవిద్యాధర సమాజానికి చెందిన వివిధ వృత్తులవారు, రైతులు 80శాతం వుంటారు. వీరంతా తమకున్న జ్ఞానం ఆధారంగా చేస్తున్న వృత్తిని వదిలి, నైపుణ్యంలేని కార్మికులుగా మారిపోతున్నారు. రైతులు, చేనేతలు నిర్బంధంగా ఆధునిక విధానాలను అనుకరించడం (విత్తనాలు, ఎరువులు, రసాయనిక మందులు, నీరు) చేనేతలు (సింథటిక్‌నూలు, డై, జెట్‌లూం) పోటీపడలేక చితికిపోతున్నారు. ఈ ఆధునిక విధానానికి పునాదిగావున్న జ్ఞానం ఉన్నత స్థాయి విశ్వవిద్యాలయాల నుండి వస్తోంది. నేటితరం యువతీ యువకులకు ఈ ఆధునిక విధానాల ఎడల సరియైన అవగాహన లేని పరిస్థితి వుంది. ఇది ప్రజలలోకి పూర్తి స్థాయిలో చొచ్చుకొనిపోలేదు. ఈ సాంకేతిక పరిజ్ఞానం, ఆహార, బట్ట ఉత్పత్తులతో పోటీపడలేక అప్పులపాలై, రైతులు, నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

లోకవిద్యా సమాజంలో రైతులు, ఆదివాసీలు మరియు మత్స్యకారులు, భూమినుండి అడవి నుండి, చెరువులు, రిజర్వాయర్లు, నదుల నుండి ప్రభుత్వ విధానాల మూలంగా తొలగించబడి ఉపాధికోల్పోయి దయనీయమైన స్థితిలోకి వెళ్తున్నారు. నిర్వాసితులకు పునరావాసం కల్పించడం అనేది ప్రభుత్వ విధానం ప్రకారం సక్రమంగా జరగడంలేదు. లోకవిద్యాధర సమాజానికి చెందిన వీరు తమ జ్ఞానంను ఉపయోగించి జీవించలేని స్థితిలో కూలీలుగా, ఇంటిపని వాళ్ళుగా, చిరువ్యాపారులుగా, బిచ్చగాళ్ళుగా మారుతున్నారు. మిగతా చేతివృత్తి దారులు కూడా తమ జ్ఞానంతో చేసే వృత్తులు ఆధునిక పరిశ్రమ మరియు మార్కెట్ శక్తుల వల్ల ఉపాధి కోల్పోయి వీరు కూడా కూలీలు, బిచ్చగాళ్ళ వర్గంలో చేరిపోతున్నారు. లోకవిద్య సమాజంలో వీరి జ్ఞానం ఆధారంగా ఉపాధి కరువై తిరిగి తమ జ్ఞానంను నిలబెట్టుకుని ఆత్మగౌరవంతో కొనసాగడం కాకుండా తమనుతాము వెనకబడిన వారుగా భావించుకునే పరిస్థితి ఏర్పడింది.

ఆధునిక ఆర్థిక వ్యవస్థలో లోకవిద్య సమాజంలోని వృత్తిదారులు కంపెనీ చట్టం క్రింద రిజిష్టర్ కాని వారిగా చిన్నచిన్న పరిశ్రమలు, సొంత పరిశ్రమలు కలిగి వున్నారు. కేంద్ర ఆర్థికమంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో చిన్న పరిశ్రమల గూర్చి వీరే మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా వున్నారని పేర్కొన్నారు. వీరిలో అత్యధిక శాతం పరిశ్రమలు షెడ్యూల్డ్ కులం, షెడ్యూల్డ్ తెగలు, బలహీనవర్గాల వారు సుమారుగా 57.7 మిలియన్ల యూనిట్లు వున్నట్లు అంచనా వేసారు. వీరిలో 2/3 వంతు మంది వ్యాపారంలో, 1/4 వంతు ఉత్పత్తి రంగంలో వున్నారు. బలహీనవర్గాల వారు, షెడ్యూల్డ్ కులం, షెడ్యూల్డ్ తెగల వారు 2/3 వంతు మందిలో 71శాతం ఉత్పత్తి యూనిట్లు కలిగి వుండగా 60 శాతం వ్యాపారులుగా వున్నారు. 57.7 మిలియన్ చిన్నపరిశ్రమలలో 48 శాతం బలహీనవర్గాల వారు, 10 మిలియన్ పరిశ్రమల నుండి 14 మిలియన్ల పరిశ్రమలకు గత 6 సం.లలో షెడ్యూల్డ్ కులాల వారి పెరుగుదల వున్నట్లు తెలుస్తోంది. చిన్న పరిశ్రమల రంగంలో బలహీన వర్గాలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారు వ్యాపారులుగా వున్నారు. ఇంకొక విధంగా చెప్పాలంటే లోకవిద్యా సమాజం అనేకమందికి ఉపాధి కల్పిస్తోందని అర్థం అవుతోంది. దీనికి భిన్నంగా ఐ.ఐ.ఎమ్‌లు తమ జ్ఞానంతో ఉద్యోగాలు సృష్టిస్తారనేది వాస్తవవిరుద్ధం. 'వెనకబాటుతనం' అనేది పూర్తిగా పక్కదారి పట్టించేది. వాస్తవానికి లోకవిద్య సమాజం యొక్క నిజమైన ఈ శక్తిని అనగా తమ యొక్క 'విముక్తి' తమ చేతిలోనే వుందనేది గుర్తించాలి.

లోకవిద్య సమాజం యొక్క శక్తి ఎక్కడ వుంది? ఈ బలం వారిజ్ఞానంలో ఇమిడి వుంది. ఈ జ్ఞానం, నైపుణ్యం శాశ్వతమో ముగింపో కాదు. వీరి నైపుణ్యం వారి యొక్క రోజువారి ఆచరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వారి అనుబంధం ద్వారా అభివృద్ధి అవుతోంది. ఇది ఎప్పటికప్పుడు పెరుగుతూ, పునర్ అభివృద్ధి పొందుతోంది. విషాదం ఏమంటే ఈ యొక్క వాస్తవాన్ని కప్పిపుచ్చి వారిని 'వెనకబడినవారుగా, బలహీనులుగా' భారత సమాజంలో ముద్రవేసారు. లోకవిద్యా సమాజం తన యొక్క నిజమైన శక్తిని గుర్తించి, తన వర్గ ప్రజలందరిని సమీకరించి ఒక బలమైన శక్తిగా, ఉత్పత్తి శక్తిగా జాతీయ జీవితంలో, ఆర్థిక వ్యవస్థలో రూపొందవలసి వుంది.

వ్యవసాయరంగంలో రైతుల పిల్లలు అర్థంచేసుకోవల్సిందేమంటే దేశ జనాభాకు కావాల్సిన ఆహార వస్తువుల ఉత్పత్తికి కావల్సిన జ్ఞానం తమ వద్దే వుంది. చేనేత వృత్తిదారుల పిల్లలు అర్థంచేసుకోవల్సిందేమంటే దేశ ప్రజల నూలు వస్త్ర అవసరాలు తీర్చే జ్ఞానం తమ వద్ద వుంది. ఇతర చేతి వృత్తిదారుల పిల్లలు కూడా ఆయారంగాల ఉత్పత్తి విధానాల జ్ఞానం తమ వద్దే వుందని అర్థం చేసుకోవాలి.

దళితులు, గిరిజన తెగలవారు తమ బలాన్ని, జ్ఞానాన్ని ఆధారంగా నిలబడాల్సివుంది. వీరందరి జ్ఞానం బలం ఆధారంగా నిజమైన ఐక్యత ఏర్పడగల్గితే పెట్టుబడిదారి ఉత్పత్తి బందనాలు, మార్కెట్ విలువల నుండి విముక్తి చేసి నూతన సమాజం ఆవిష్కరించడం అసాధ్యమేమికాదు.

లోకవిద్య జనాందోళన మొదటగా సమానపనికి సమాన వేతనం ప్రతి పనిచేసే వ్యక్తికి వారి జ్ఞానం ఆధారంగా చెల్లించాలి. ఈ యొక్క వేతనం ప్రభుత్వ ఉద్యోగులకు పేకమిషన్ల సిఫార్సుల ప్రకారం కనీసవేతనం కన్నా తక్కువ వుండరాదు. ఈ దేశంలో ప్రతీ ఒక్కరికి పనిచేసే హక్కు, జీవించేహక్కు ప్రాథమిక హక్కుగా రాజ్యాంగంలో ప్రకటించాలి.

# లోకవిద్యజనాందోళన నాగపూర్ సమావేశ తీర్మానాలు

2014 జూన్ 28-29 నాగపూర్‌లో వినోభా విచార కేంద్రంలో లోకవిద్యా జనాందోళన మరియు ప్రజా ఉద్యమాల ప్రతినిధులు 100 మంది వరకు సమావేశమై ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై చర్చించారు.

ప్రజాఉద్యమాల సంస్థల ప్రతినిధులు ప్రజల సమస్యలను పునర్ నిర్వచించాల్సిందని బలంగా భావించారు. అంతేగాక ఈ సమావేశ ఉద్దేశ్యం వివిధ ఉద్యమాలతో కలిసి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం.

షేట్కారి సంఘటన, కొస్గి నిర్వాసితుల సంస్థ, విదర్భ ఆందోళన సమితి, శ్రామిక్ ముక్తిదల్, చేనేత జన సమాఖ్య, చీరాల, ఆంధ్రప్రదేశ్, లోకవిద్యజనాందోళన వారణాసి, లోకవిద్య సమన్వయ సమూహ, మధ్యప్రదేశ్, మరియు ఇతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పన్నాలాల్ స్వానా, సునీల్ సహస్రబుద్దే, విజయజావందియా, ధన్రాజ్ గౌరవ్, మోహనరావు, సంజీవ్ దాజి, చిత్రాసహస్రబుద్దే, రామ్ నెవలె, మోహన్ హీరాబాయి, హీరాలాల్, డా. సురేంద్రన్, క్రిష్ణరాజులు, ప్రొ. శ్రీనివాస్ ఖందేవాల్, ప్రహ్లాద్ జగత్‌పాటిల్, బాలరాజ్, ఎరవార్, రూపాకులకర్ణి తదితరులు మాట్లాడారు.

ప్రారంభ సమావేశంలో లోకవిద్య ఆలోచనా విధానం పై చర్చిస్తూ దోపిడీ విధానాల్లో వస్తున్న మార్పుల ఫలితంగా ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని గూర్చి చర్చించడం జరిగింది. 1990 ల తరువాత అనేక తీవ్ర పరిణామాలు, మార్పులు ప్రపంచంలో మన దేశంలో సంభవిస్తున్నాయి.

ఫైనాన్స్ పెట్టుబడి, కార్పోరేట్ వ్యవస్థకు చెందిన ఉత్పత్తి యునిట్లు, సంస్థలు సమాజంలో స్థానిక మార్కెట్లలోకి చొచ్చుకురావడం, విస్తరిస్తున్న సమాచారం, కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం, పెరుగుతున్న జ్ఞాన పరిశ్రమ వలన కొత్త రకమైన వృత్తి పరమైన వర్గాలు, గ్లోబల్ పరిణామంలో పెరుగుతున్న అమెరికా ఆధిపత్యం, ప్రజా ఉద్యమాలు ఎదుర్కొంటున్న సంక్షోభం వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి.

ఈ కొత్తరకమైన దోపిడి వ్యవస్థ మానవ శ్రమనే కాకుండా లోకవిద్య అనగా ప్రజల యొక్క జ్ఞానాన్ని కూడా దోపిడీ చేస్తోంది.

పాలకులకు దోపిడి వర్గాల మధ్య విభజన రేఖలు చెరిగిపోతున్నాయి. సమాజంలోని వివిధ వర్గాల మధ్య సంబంధాలు కొత్త విధానాల ప్రకారం తిరగరాయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కొత్త దోపిడీ పద్ధతిలో దేశం, ప్రాంతం అనే సరిహద్దులు చెరిగిపోతున్నాయి. మానవుల జ్ఞానం యొక్క విలువను తగ్గించడం, తక్కువ వేతనాలు, ఉత్పత్తుల ఆధిపత్యం ప్రపంచ మార్కెట్‌లో కొత్త పద్ధతుల్లో దోపిడి జరుగుతోంది. అధికారంలో వున్న రాజకీయ వ్యవస్థ అభివృద్ధి పేరుతో ఈ దోపిడీ విధానాన్ని పూర్తిగా బలపరుస్తోంది. విశ్వవిద్యాలయాలు కేంద్రంగా వున్న విజ్ఞానం సైన్స్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, జ్ఞాన నిర్వహణ ఈ విధానాలను సమర్ధిస్తున్నాయి.

ఇంకొకపక్క సమాజంలో తీవ్రమైన పెనుమార్పులు జరుగుతుండగానే విరుద్ధమైన పరిస్థితులలో విశాల ప్రజానీకం వారి యొక్క జ్ఞానం (లోకవిద్య) ద్వారానే పనిచేస్తూ జీవిస్తున్నారు. దీనర్థం. లోకవిద్య (జ్ఞానం) సమాజంలో తిరిగి తనను తాను ఆవిష్కరించుకుంటూ సామాజిక మార్పుకు దోహద పడుతోంది.

ప్రజల దృష్టి నుండి పరిశీలిస్తే లోకవిద్య (జ్ఞానం) ద్వారానే కొత్త సమాజం నిర్మించడం సాధ్యం. అన్ని రకాల ప్రజా ఉద్యమాలు, ఎవరైతే తమ జ్ఞానం ఆధారంగా జీవిస్తున్నారో వారే ఈ శక్తుల ఐక్యతకు వీరిమధ్య ఐక్యతా బంధానికి మూలంగా వున్నారు. ఈ సమావేశం ఈ ఆలోచన విధానాన్ని అభివృద్ధి చేసే దిశగా కొనసాగాలని తీర్మానించింది.

రెండవ సమావేశంలో లోకవిద్య సామాజిక సమానత్వం పై చర్చిస్తూ నీరు, భూమి, అడవులు, వ్యవసాయం గూర్చిన జ్ఞానంపై చర్చ జరిగింది. ప్రస్తుత పాలక వ్యవస్థ ప్రజలందరికి చెందిన సహజ వనరులను దోపిడిచేస్తూ, పర్యావరణాన్ని ధ్వంసం చేయడం ద్వారా ప్రజలకు వనరులను అందకుండా ఆటంకంగా వుంది. కులం ఆధారంగా సాంఘిక అసమానత్వంను పెంచి పోషిస్తూ, కుహనా అభివృద్ధి కార్యక్రమాల ద్వారా అసమానతను కొనసాగిస్తోంది.

ఈ సమావేశం కుల వ్యవస్థలో కొనసాగుతున్న అంటరానితనాన్ని అత్యంత ముఖ్యమైన సవాల్‌గా గుర్తించి దీనికి వ్యతిరేకంగా సాంఘిక సమానత్వం కొరకు కృషిచేయాలని కోరింది. ఆర్థిక సమస్యలపై పోరాటం మాత్రమే సాంఘిక అసమానతల నిర్మూలన జరగదని ఈ సమావేశం గుర్తించింది. లోకవిద్యా జనాందోళన తన ప్రచార ఆందోళనలో సాంఘిక సమానత్వం కొరకు కార్యక్రమం తీసుకోవాలని నిర్ణయించింది. దీనికొరకు ప్రజా ఉద్యమాలతో కలిసి లోకవిద్య జ్ఞానం ఆధారంగా ప్రజల ఐక్యతకు కృషిచేయాలని సూచించింది.

ముగింపు సమావేశంలో ఈ క్రింది కార్యక్రమాన్ని చర్చించి ప్రతిపాదించింది.

1. ఎవరైతే ఆమె / అతడు తమ జ్ఞానం ఆధారంగా వృత్తులు చేసుకొని జీవిస్తున్నారో వారందరికి సంఘటిత రంగంలో ప్రభుత్వాలు నియమించిన వేతన కమీషన్ సిఫార్సులలోని కనీస వేతనంతో సమానంగా వేతనాలు గ్యారంటీ చేయాలని కోరింది.

2. జాతీయవనరులు విద్యుత్, నీరు, ఆరోగ్యం, విద్య, ఆర్థిక వనరులు ప్రజలందరికి సమానంగా పంచాలి.

3. పై రెండు కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్ళడానికి ఈ క్రింది వారితో కమిటీని నియమించడం జరిగింది. విలాస్ బోన్‌గెడె కన్వీనర్‌గా, విజయజావందియా (నాగపూర్), సంజీవ్‌దాజి, (ఇండర్), ప్రహ్లాద్ రావండే (యావత్‌మల్), గోపాల్ (రాయపూర్), తేజస్వీ (పూనె), వాసంతి సర్ధార్ మరియు గిరిష్ సహస్రబుద్దే (నాగపూర్)లు సభ్యులుగా ఉన్నారు.

**- లోకవిద్య ప్రతినిధి (నాగపూర్)**

# దళితులకు భూమి పంపకం - సాహసోపేత చర్య

దళితులకు 2015 ఆగస్టునుండి కుటుంబానికి 3 ఎకరాల చొప్పున భూమి ఇస్తామని కె.సి.ఆర్. ప్రకటన గ్రామీణ ప్రాంతాలలో అట్టడుగు వర్గాలలో తెలంగాణా రాష్ట్రసమితి ఎడల పెద్దఎత్తున సానుకూలత వ్యక్తమైంది. ఎందుకంటే ఇంతకాలం ఇందిరమ్మ ఇల్లు, ఉపాధిహామీ, ఆరోగ్యశ్రీ, తెల్లకార్డు తప్ప భూమి వంటి కీలక సమస్యను గూర్చి ఆలోచించిన వారులేరంటే అతిశయోక్తి కాదు. రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ చుట్టూ పేదల భూములు దౌర్జన్యంగా కారు చౌకగా కొల్లగొట్టి 'రియల్ భూమ్'తో రాత్రికి రాత్రి కోటీశ్వరులైన నేపథ్యంలో దళితులకు భూమికొని అయినా ఇస్తామని కె.సి.ఆర్. ప్రకటించడం గొప్ప సాహసోపేత చర్యే అవుతుంది.

దేశంలో స్వాతంత్ర్యానంతరం జమిందారీ విధానం రద్దుతో ఆనాటి వరకు కౌల్దార్లుగా వున్న శూద్ర అగ్ర కులాల చేతిలోకి మాత్రమే భూమి మార్పిడి జరిగింది. దళిత, బలహీన వర్గాలవారికి భూములు రాలేదు. తెలంగాణా సాయుధపోరాట కాలంలో 3వేల గ్రామాల్లో గ్రామరాజ్యాలు ఏర్పడి భూ పంపిణి జరిగినా, నిజాం పాలన రద్దు తర్వాత భూస్వాములు కాంగ్రెస్ పార్టీలో ప్రవేశించి మరలా గ్రామాలలో పేద ప్రజల నుండి భూములు వెనక్కు తీసుకుని కౌలుదార్లకు అమ్మారు. ఆనాటి సాయుధ పోరాటాన్ని అణచివేసిన కాంగ్రెస్ పాలకులు భూదాన ఉద్యమాన్ని ప్రోత్సహించి కొండలు, గుట్టలు, వృధా భూముల్ని దానంచేసి ఆచరణలో ఉపయోగంలేని పరిస్థితి కల్పించారు.

1969 లో తిరిగి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేచినా భూ సమస్య ఏజెండాలోకి రాలేదు. అనంతరం సిరిసిల్ల, జగిత్యాల రైతాంగ పోరాటాల ఫలితంగా ఉత్తర తెలంగాణా ప్రాంతం నుండి భూస్వాములు పట్టణాలకు తరలిపోవడం, భూస్వాముల భూముల్లో జండాలు పాతినా ఆచరణలో పేదవారికి భూమిని దక్కనివ్వలేదు. రెండు దశాబ్దాల పాటు పాలకులు బీభత్సం సృష్టించి అనేక మందిని ఎన్‌కౌంటర్ల పేరిట చంపివేసారు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా 1984లో అధికారంలోకి వచ్చిన ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం కాలంలో మండల వ్యవస్థ ఏర్పాటు, బి.సి రిజర్వేషన్ల అమలు ద్వారా వెనకబడిన వర్గాల నుండి నూతన నాయకత్వం ఎదిగివచ్చినా భూమివంటి కీలక సమస్యను పట్టించుకోలేదు.

తెలుగుదేశం పాలనలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడినప్పుడు బ్యాంకు అధికారులు అప్పుల వసూళ్ళకు మోటార్లు, ఆస్తులు జప్తుచేయడంతో రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. బ్యాంకులిచ్చిన అప్పులు బోర్లు తీయడంలో వెచ్చించిన రైతులు, భూమిలో నీరు లేక పంటలు ఎండిపోతే ఎమయినా అప్పులు తీర్చాల్సిందే అని దాడులు చేయడం సరికాదని, కరువు పరిస్థితిలో అప్పుల రద్దు లేదా వాయిదా వేయాలని, నిర్బంధ వసూళ్ళు జరపరాదని ఆనాడు రైతులు ఆందోళన చేశారు.

తరువాత సం. వర్షాలు బాగా కురిసి బావుల్లో నీళ్ళు పైకి రావడంతో, ఎకరం సాగుచేసే వారు 2 ఎకరాలు సాగుచేసి అప్పులు చేసి పంటలు వేసారు. ఆ సంవత్సరం శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల మరమ్మత్తులకు నీళ్ళు వదిలేయడంతో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయి కరెంటుకోత వచ్చింది. తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనాడు హైదరాబాద్ వచ్చి పైరవీచేసి విద్యుత్ సరఫరా సాధ్యం కాదని తెలిసి తమ పంటల రక్షణకు ఆయిల్ ఇంజన్లు కొనుక్కు వచ్చారు.

ఈ నేపథ్యంలో అన్నీ పార్టీలతో కరువు వ్యతిరేక కమిటీ పిలుపుతో ఏమైనా చేయండి విద్యుత్ సరఫరా ఇవ్వాల్సిందేనని 25 వేల మంది ప్రజలు పిల్ల, జల్లాతో బండ్లుకట్టుకొని సామూహిక ఆందోళనతో పరిశ్రమలకి విద్యుత్ తగ్గించి రైతులకు కరెంటు సరఫరా చేసారు.

తెలుగుదేశం, కాంగ్రెస్ పాలకులు అనుసరించిన విధ్వంసకర విధానాల ఫలితంగా భూమిలేని పేదరైతులు దళితులు, బి.సి కులాల వారు కౌల్దార్లుగా మారి, ఎరువులు, పురుగు మందులతో, విత్తనాల ద్వారా వాణిజ్య పంటలు పండించేవారుగా నేడు ఉన్న పరిస్థితి తెలంగాణాలో వుంది. అగ్రకుల భూస్వాములు పట్టణాలకు వలసవచ్చి కంట్రాక్టర్లుగా, ఫంక్షన్ హాల్ యజమానులుగా, బార్లు, సినిమా థియేటర్లు, కార్పోరేట్ ఆస్పత్రులు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలలో ప్రవేశించి వ్యవసాయం కన్నా అధిక లాభాలు వచ్చే రంగం వైపు మార్పు తీసుకున్నారు. తెలంగాణాలో వ్యవసాయం చేయకుండా పడావుపడిన భూములు వేలాది ఎకరాలున్నాయి. ఔటర్‌రింగ్‌రోడ్, అంతర్జాతీయ విమానాశ్రయం, సెజ్‌ల పేరుతో నిర్బంధంగా పేదలనుండి కారుచౌకగా భూములు పాలక పార్టీల దళారులు కాజేసి కోట్లకు పడగలెత్తారు. ఈ విధంగా సంపాదించిన దాంతో అనేక గ్రామాల్లో వీరు తిరిగి భూములు కొనుగోలు చేశారు. రియల్ భూం తగ్గడం, తెలంగాణా ఉద్యమ తీవ్రతతో భూముల ధరలు తగ్గడం, కొనుగోళ్ళు నిలిచిపోవడంతో పెట్టుబడులు నిలిచిపోయిన పరిస్థితి ప్రస్తుతం వుంది.

ఈ నేపథ్యంలో గత అనుభవాలు పునరావృత్తం కాకుండా నీటివనరులు లేని ప్రాంతాల్లో భూమి పంచినా ఉపయోగం వుండదు. చిన్ననీటి వనరులన్నీ పునరుద్ధరిస్తామన్న నీటిపారుదల శాఖామంత్రి హరీష్‌రావు ప్రకటన ఈ పరిస్థితుల్లో ఆహ్వానించదగిన పరిణామం. వాటితో పాటు చిన్న చిన్న ఆనకట్టలు కట్టి కొత్తగా మరిన్ని చిన్న నీటిపారుదల వనరుల్ని నిర్మిస్తే పంచిన భూములన్నీ పంటలతో సస్యశామలమవ్వటం ఖాయం. దాంతో తెలంగాణా గ్రామీణ ప్రాంతం ముఖ చిత్రం మారటం కూడా ఖాయం. నీటి వనరులు అంచనా వేసి, స్ప్రింక్లర్, డ్రిప్ పంపులు ఉచితంగా సరఫరా చేయడం, అధికనీటి వాడకంవున్న వరి, పామాయిల్ కాకుండా, అధిక పోషకాలున్న తృణధాన్యాలు, కూరగాయలు పండించడం, మార్కెట్ సహకారం అందివ్వడం ద్వారా వారి ఆర్థిక సామాజిక అభివృద్ధికి ఒక ఊపు రావటానికి దోహపడగల్గుతారు. ఇటువంటి చర్యలు లేకుండా భూమి మాత్రవే పంచినా, రుణభారం సాగు ఖర్చు భారంతో ఆత్మహత్యలకు దారితీయకుండా నివారించలేం. ప్రస్తుతం ఆత్మహత్యలు చేసుకొన్న దళిత కౌల్దార్ల కుటుంబాలకు ముందుగా ప్రాధాన్యతనీయాలని, భూమి ఇచ్చిన ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి సాగించే దిశగా చర్యలు తీసుకోరావాలని కోరుతున్నాము. బి.సి. కులాలవారిలో అనేకమంది పేదవారు నేడు కౌల్దార్లుగా వుండి వ్యవసాయం చేస్తున్నవారున్నారు. ఆత్మహత్యలు చేసుకున్నవారిలో గణనీయమైన సంఖ్యలో వీరే వున్నారు. దళితులకే కాకుండా, బి.సి.లకు కూడా ఈ పథకం అమలుచేస్తే సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో వీరు భాగస్వాము లౌతారు. అలాకాకుండా అమలు చేసే వారిలో చిత్తశుద్ధి లోపిస్తే భూములు కొనడం ద్వారా చేసే చెల్లింపులతో భూస్వాములకు పెట్టుబడులు అందించే పథకంగా మారిపోతుందని గ్రహించాలి.

**- కె.జె. రామారావు**

# స్థానిక మార్కెట్ల నిర్వహణలో లోకవిద్యాధర సమాజ ఐక్యత

లోకవిద్యాధర సమాజంలోని వివిధ రంగాల ప్రజల మనుగడకు ఐక్యత తక్షణ అవసరం. ఐక్యతకు పునాదిగా లోకవిద్య (జ్ఞానం) అవడం ద్వారానే లోకవిద్య సమాజం యొక్క బలం ఆధారపడి వుంది. ఈ బలాన్ని గుర్తించే జ్ఞానం ఆధారంగా లోకవిద్య సమాజంలో స్థైర్యం కల్పించడం ఎలాగ? దీనికి కారణం గ్రామీణ ప్రాంతాలలో రైతులు చాలాకాలంకిందటే పెట్టుబడిదారీ మార్కెట్‌తో అనుసంధానమై పారిశ్రామిక అవసరాలకు ఉత్పత్తిని చేయడం జరుగుతోంది. లోకవిద్యా సమాజ అవసరాల కనుగుణంగా ఉత్పత్తి చేయడం లేదు. కావున రైతాంగానికి ప్రజలందరి ప్రయోజనాల కొరకు పోరాడే సామర్థ్యం ఉందా! అనేది సమస్య!! వ్యవసాయదారులకు, చేతివృత్తిదారులకు మరియు సేవాకులాల మధ్య పరస్పరా ధార భరిత సంబంధం బలహీనపడటం పరిశ్రమ జోక్యంతోనే జరిగింది. ఉదా : వ్యవసాయదార పనిముట్లు సరఫరాచేసే కుమ్మరి, వడ్రంగులను పరిశ్రమ ఆక్రమించి ప్రధాన సరఫరాదారుగా మారింది. దర్జీలు, కుండలుచేసేవారు, చెప్పులుకుట్టేవారు మొదలగువారు పారిశ్రామిక సేవల వల్ల ఉపాధి కోల్పోయి వలసపోయారు. పత్తి పండించే రైతులు నూలు తయారు చేసి చేనేత రంగానికందించడం మానివేసి నూలు మిల్లులకు పంపడంతో చేనేత రంగం బలహీనపడింది. రైతులు నేడు భారీ మిల్లులు టెక్స్‌టైల్ మిల్లులు అవసరాలు తీర్చే జన్యుమార్పిడి ప్రత్తిని పండిస్తున్నారు. ఈ విధంగా జరిగిన మార్పులు లోకవిద్య సమాజం మధ్య పరస్పర ఆధారభరిత సంబంధాలను బలహీనం చేసింది. లోకవిద్య సమాజం యొక్క ఉనికి ప్రశ్నార్థకమవడం ఇంకొక మాటలో చెప్పాలంటే వివిధ వర్గాలు వేటికవి ప్రత్యేక సమాజంగా భావించుకునే స్థితికి వచ్చాయి. భారత సమాజంలో వివిధ వర్గాలుగా చీలిపోయి వారి భవిష్యత్ పెట్టుబడిదారీ మార్కెట్ మరియు పెట్టుబడితో ముడిపడి వుందని భావిస్తున్న పరిస్థితి వుంది.

**స్థానిక బజార్లు వాటి పాత్ర ప్రజల మధ్య పరస్పర ఆధార సంబంధాన్ని బలపరుస్తుంది.**

లోకవిద్యా సమాజంలోని వివిధ వర్గాల ప్రజలు తరచూ కలిసే స్థలం స్థానిక మార్కెట్. వ్యాపారం, సరుకులు, విలువ ఆధారంగా మార్పిడి చేసుకునేది స్థానిక బజార్లలలోనే. స్థానిక మార్కెట్ల చరిత్ర గత 150 సం.లుగా పైగా ఉనికిలో వుంది. స్థానిక మార్కెట్‌కు బయటనుండి వచ్చే పారిశ్రామిక వస్తువుల ధరలు ఉత్పత్తి సరఫరా, కొనుగోలు, రవాణా పై ఆధారపడివుంది. ఇక్కడ గమనించవలసిన విషయమేమంటే దేశంలో వివిధ భాగాల్లో 19వ శతాబ్దంలో స్థానిక మార్కెట్ బయటజరిగే వాణిజ్యంను ప్రధానంగా గిరిజన తెగలు (లంబాడీలు, కుమ్మరులు మొ.వారు) లోకవిద్యా సమాజంలోని సభ్యుల సహకారంతో నిర్వహించేవారు. వీరికి లోకవిద్యా సమాజంలోని సభ్యులతో సన్నిహిత సంబంధాలుండేవి. స్థానిక మార్కెట్ అనేది కొన్ని పంచాయితీలు, 5-10 గ్రామాల సముదాయంగా నిర్వహించేవి. వీటితో పాటు ఆవులు, గేదెల కొనుగోళ్ళు, అమ్మకం వంటివి కొన్ని కమ్యూనిటీలవారు కొన్ని ప్రత్యేక మార్కెట్లను నిర్వహించి అనేక సామాజిక సమస్యలను చర్చించి, పరిష్కరించే వేదికలుగా స్థానిక మార్కెట్లు వుండేవి. లోకవిద్యా సమాజంలోని వ్యక్తుల మధ్యసంబంధాలు స్థానిక మార్కెట్లలో వాణిజ్య కార్యకలాపాలు కొనసాగడానికి తోడ్పడేవి. వారి మధ్య సరుకుల ఉత్పత్తి-డిమాండ్ ఆధారంగా కాక న్యాయబద్ధంగా, అవసరాల ప్రాతిపదికగా, ఉభయులకు సంతృప్తికరమైన మానవ సంబంధాలుండేవి. సమాజంలోని వివిధ వర్గాలవారు నిర్వహించే ఉత్సవాల్లో, విందుల్లో వారి మధ్య సమానత్వం, ఐక్యత,ఉత్పత్తి, శ్రమ విలువను నిర్ణయించడంలో న్యాయబద్దంగా జరిగేవి. వారంతపు మార్కెట్‌లో సరుకుల కొనుగోళ్ళు, మార్పిడి తక్షణ వినియోగం, వాడకం కొరకు ప్రధానంగా జరిగేవి. తప్ప తిరిగి అమ్మడం కోసం జరిగేవికావు.

**లోకవిద్య సమాజం సంబంధాలను ధ్వంసం చేసింది పెట్టుబడిదారి విధానమే**

వలసపాలనలో విస్తరించిన పెట్టుబడిదారీ వాణిజ్యం 'విలువ' సాంప్రదాయాన్ని లోకవిద్య బయట సృష్టించింది. పెట్టుబడిదారీ మార్కెట్ సృష్టించిన విలువ ఆ ఉత్పత్తులు చేసేందుకు అవసరమైన సామాజిక శ్రమ మరియు యంత్ర సామాగ్రి, నిత్యావసర వస్తువులైన ఆహారపదార్థాలు, బట్టలు, నూనె, ఆహారవస్తువులు, పాత్రలు తదితర వస్తువుల విలువ ఆధారంగా పెట్టుబడిదారి మార్కెట్ సృష్టించింది.

భారతదేశంలో చేనేత కార్మికుడు చేసేశ్రమతో తక్కువ వేతనం పొందుతూ అదే శ్రమతో మాంచెస్టర్ మిల్లు కార్మికుడికి అధిక వేతనం లభిస్తోంది. మార్కెట్ మాయలో మిల్లు బట్టకన్నా ఖాదీ గుడ్డ ఖరీదైంది. ఒక్క మాటలో చెప్పాలంటే చేనేత కార్మికుడి నైపుణ్యంతో చేసిన ఉత్పత్తులకు విలువను విదేశీ మార్కెట్ జోక్యంతో తగ్గించి వేసింది. స్థానిక మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరల మధ్య అనేక వ్యత్యాసాలు సృష్టించింది. దీనర్థం సేవా కులాల్లో వున్న వారికి పూర్వకాలం సంపూర్ణ సమానత్వం ఉందనికాదు. ఎటువంటి కుల తారతమ్యాలు ఉన్నా కొంతవరకు సమాజం ఉద్రిక్తత లేకుండా పురోగమించింది. ఈ రోజు సమాజానికే తమ జ్ఞానం ద్వారా ఉత్పత్తులు చేసి సేవ చేస్తున్నామనే భావన లోకవిద్యాధర సమాజాన్ని తరతమభేదాలు లేకుండా తామంతా ఒకటేనని భావన సమానత్వానికి దారితీస్తుంది. ఈ భావన మాత్రమే పెట్టుబడిదారి, దోపిడి మార్కెట్ వ్యవస్థను నిర్మూలించడానికి దోహదపడుతుంది.

**స్థానిక సంతలే సమానత్వానికి దారితీసే పరిస్థితులు లోకవిద్యాధర సమాజ ఐక్యతతోనే నిర్మించగలం**

సమాజంలో అధిక సంఖ్యలో ఉన్నరైతులు ప్రస్తుత సాంఘిక రాజకీయ అవగాహనతో మొత్తం సమాజాన్ని నడిపించాల్సిన బాధ్యత తీసుకోవాలి. ఈ పెట్టుబడిదారీ వ్యవస్థను వ్యతిరేకించడానికి గ్రామీణ ప్రాంతమంతా కుల రహిత సమాజంగా ఏర్పాటు కావాల్సిన అవసరాన్ని ప్రధానంగా రైతులు గుర్తించాలి. ఇతరులను కూలీలుగాకాక తమతోపాటు ఉత్పత్తిలో పాల్గొనే భాగస్వాములుగా గుర్తించాలి. స్థానికంగా ఎరువులను, విత్తనాలను, ఇతర వృత్తులను అన్నింటిని సమన్వయం చేసినపుడే స్థానికంగా అందరి ఆహార అవసరాలు తీరతాయని నమ్మకం కలిగించాలి. వారే తమ ఉత్పత్తులను స్థానిక అవసరాలకు కాకుండా లాభాపేక్షతో ఎగుమతి దృష్టితో చూస్తే ప్రస్తుత వైరుధ్యాలు అంతరించవు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న అన్ని వృత్తులవారు రైతులతో సంబంధాలు కలిగి వున్నటువంటి వ్యాపకాల్లో మునిగి తేలుతున్నారన్న సంగతి అందరికి తెలిసినా వారిని రైతులు తమ భాగస్వాములుగా గుర్తించినవాడే నూతన సమాజ ఆవిష్కరణ జరుగుతుంది. మనదేశంలో 75శాతం వున్న మెట్టప్రాంత రైతులు వాతావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను స్వీకరించి ఆరోగ్యకరమైన తృణధాన్యాలు, దేశీయ పంటలు, సహజఎరువులు, ఉపయోగించి స్థానిక పండ్లు, కూరగాయలు, ఆహారధాన్యాలు ఉత్పత్తి చేస్తూ జన్యుమార్పిడి విత్తనాలను, పురుగుమందులు, కృత్రిమ ఎరువులను వాడడం మానివేస్తే అందరికి ఆరోగ్యం ఉద్యోగం, ఆహారం సమకూరుతాయనడంలో ఏ మాత్రం సందేహంలేదు. నీటిపారుదల ప్రాంతపు రైతులు లాభాపేక్షతో ఏక పంట విధానాన్ని కృత్రిమ ఎరువులు, పురుగుమందులను మానివేసి బహుళపంటల విధానం ద్వారా గ్రామంలో అందరికి ఉపాధి, ఆహారం, ఆరోగ్యం చేకూర్చాల్సిన బాధ్యత స్వీకరించాలి.

**- క్రిష్ణరాజులు**

## సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో ఉపఖండ ప్రజలు

పాకిస్తాన్‌లో మనదేశంలో లాగానే కొండ ప్రాంతానికి విద్యుత్ స్తంభాలు వేసి గ్రామాలకు, విద్యుత్ సరఫరా చెయ్యకపోవడంతో ఆ ప్రాంత ప్రజలే స్వచ్ఛంద సంస్థల సహాయంతో పెద్ద ఎత్తున సూర్యరశ్మి నుండి విద్యుత్ తయారీకి వినియోగించడం మొదలు పెట్టారు. ఈ ఉత్పాదక రంగంలో స్థానిక యువతకు ఉపాధి దొరకడమే కాకుండా జీవన ప్రమాణాల మార్పులతో విద్యార్థులకు చదువులకు ఆటంకంలేకుండా జరుగుతున్నాయి. దీన్లో స్వచ్ఛంద సంస్థలు సేకరించిన విరాళాలతో ఒకచోట కార్యక్రమం మొదలుపెట్టి లబ్ధిదారుల నుంచి వసూలు చేసిన సొమ్ముతో నూతన ప్రాంతాలకు ఈ సోలార్ శక్తిని ఉపయోగంలోకి తీసుకురావడంలో ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్నాయి.

ఈ మధ్యే ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో ఒక గ్రామంలో సోలార్ విద్యుత్ ఉత్పాదన ప్రతిఇంటిలో నుంచి చెయ్యడమే కాకుండా స్థానిక అవసరాల మేరకు చిన్న పరిశ్రమలకు, ఇళ్ళకు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థ బంధనాల నుండి విముక్తి చెందుతున్నారు. దీన్ని ఆదర్శంగా తీసుకుని పొరుగు గ్రామాలలో ప్రజలు కూడా సోలార్ విద్యుత్ ఏర్పాటుకు ముందుకు వస్తున్నారు.

**(మొదటి పేజి తరువాత)**

ఈ నినాదం అనేకమందికి చూడడానికి అసాధ్యంగా కన్పించవచ్చు. ఎవరు చెల్లిస్తారు అని పతిగా వాదిస్తారు. ఈ నినాదం వాస్తవానికి పెట్టుబడిదారి వ్యవస్థ, దాని చారిత్రక అభివృద్ధి, ప్రస్తుత సామ్రాజ్యవాద దశ యొక్క పునాదిని దెబ్బకొడుతుందనేది ముఖ్యం. కావున ఈ నినాదం సూటిగా తీవ్రమైన సామాజిక మార్పుకు దారితీస్తుంది. అంతేగాక గుర్తుంచుకోవాల్సిన విషయమేమంటే పనిచేసే వారందరికి సమానవేతనం అనేది లోకవిద్య సమాజంలో సమానత్వం ఏర్పడేందుకు దారి తీస్తుంది. ఈ చైతన్యం, దీర్ఘకాల పోరాటంలో వారిమధ్య బంధం గట్టిపడి ఐక్యతకు దారి తీస్తుంది.

కావున ఈనాడు కావాల్సింది లోకవిద్యా సమాజం ఐక్యం కావడం, అన్ని రకాల ప్రజాఉద్యమాలను సమానత్వం ఆధారంగా ఒక వేదిక పైకి సమీకరించడం సాధ్యం. లోకవిద్యాజనాందోళన మూల్తాయ్ వేదికగా ఏజెండాను రూపొందించి, అనంతరం ఈ డిమాండ్‌ని ముందుకు తీసుకువెడుతూ లోకవిద్య సమాజం ఐక్యతకు కృషిచేస్తోంది. ఈ రోజు ఎం.సి.ఎ. చేసినవారు నెలకి 7-8 వేల రూపాయలకే పనిచేస్తున్నారు. కాని వారు ఐ.టి.లోనే ఉన్నామని ఏనాటికైన పెద్దఎత్తున సంపాదిస్తామని ఆశిస్తున్నారు. నిన్ననే వేలమంది కాంట్రాక్ట్ ఉద్యోగులని తీసేసారన్న విషయం అందరికి తెలుసు.

ఈ నేపథ్యంలో ఈ రైతు కుటుంబంలో పుట్టిన యువకుడు వ్యవసాయం ద్వారా ఐ.టి. ఉద్యోగితో సమానంగా, ఖచ్చితంగా వేతనం దొరుకుతుందంటే ఈ మాత్రం సులువుగా ఆ రంగంలో ఉత్తమ రైతుగా తయారయ్యే అవకాశాలున్నాయి.

అలాగే స్థానిక ఉత్పత్తులను మాత్రమే కొనాలని గ్రామీణ ప్రాంత ప్రజలనిర్ణయం చేస్తే ప్రస్తుత ప్రపంచీకరణ చక్రబంధం నుంచి జాతీయావత్తూ విముక్తి చెందుతుంది. వృత్తి కళాకారుల జీవితాలు వికసిస్తాయి.

**- క్రిష్ణరాజులు**

**విద్య అంటే సమాజంలో అసమానతలను తొలగించేది.**

**అన్ని రకాల విద్యలు, వృత్తులు సమానమే**

**జ్ఞానం మానవుడు సంపూర్ణ మానవుడవటానికి దోహదపడాలి.**

**జ్ఞానం లాభాపేక్ష కోసం పరిశ్రమ కారాదు**

Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters, Saroornagar (M), R.R. Dist. - 60
Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, R.R. Dist. Telangana-500 060.

# کیسے ہوگی دیش کی عوام خس حال

دیش کی خوشحالی کا راستہ بنانے کے لیے آج دو مودھوں پر نیتی بنانا اور اسے لاگو کرنا ضروری ہے۔

۱۔ ہر پیشوار عورت مرد کو پکّی اور نیمیت آمدنی ہونی چاہیے۔

۲۔ ہر گیاں کو واجب دام ملنا چاہیے ۔ سکول کالج کے گیاں اور لوک ودھیا میں فرک نہیں کیا جانا چاہیے ۔

دیش کے ہر ناگرک کی پکی اور نیمیت آمدنی ہو اور وہ سرکاری ملازموں کے ویتن کے برابر ہو تو اسسے بہت تیجی کے ساتھ گاؤں اور شہر کا ہر گھر کوشحال ہوگا اور پورے دیش میں خوشحالی رہیگی ۔

کسان کو کسانی آتی ہے، کاریگروں کو اپنی کاریگری میں مہارت حاصل ہے، آدیواسی کو جنگلوں کا علم ہے، چھوٹا دکاندار چوٹی پونجی کے دندے میں ماہر ہے لیکن ان سب کے علم کو علم نہیں مانا جاتا۔ سرکاریں

صرف پڑے لکھوں کے علم کو ہی پکی آمدنی دینے کا ماحول بناتی رہی ہے۔ کیا جو سکول کالج نہیں گیا وہ بے علم ہے ؟ کیا وہ پکی اور نیمیت آمدنی کا حقدار نہیں ہے ؟ کیا وہ اس دیش کا رہنے والا نہیں ہے ؟

سبی سرکاریں پکی آمدنی دینے کے ماملے میں دو کسم کے نیم اپناتی رہی ہے ۔ بروجگاروں کی گنتی کرنے میں وے صرف پڑے لکھے لوگوں کی گنتی کرتی ہے اورانھو ہی روجگار دینے کے بارے میں بات کرتی ہے۔ کھیتوں میں کام کرنے والے کسانو، گھر گھر میں تصنیف کرنے والے کاریگر، جنگلوں میں رہنے والے آدیواسی، پٹری تھیلے و گمٹی پر جیون کی ضروری چیجیں بچنے والے دکاندار اور ان سب کاموں میں برابر کا ساتھ دینے والی اور گھر کا کام سمبھالنے والی عورتوں کو پکی اور نیمیت آمدنی ہو، اسکے لئے سرکار خود کو جممیدار ہی نہیں مانتی ۔

سرکاروں کا سوتیلا رویہ سیکشا میں بھی دیکھا جا سکتا ہے کہ وہ ان لوگوں کے لیے الگ انتجمات کرتی ہے جو سکول کالج میں علم حاصل کرتے ہیں، انکے لیے سرکاریں سیکشا کا انتجام اور بڑے پیمانے پے دھن بھی خرچہ کرتی ہے اور انھ پکی آمدنی کا حقدار بھی مانتی ہے۔
دوسری طرف وہ لوگ ہیں، جنکی بہت بڑی آبادی ہے اور جو خود کی مشکت سے اپنے سماج سے علم ( لوک ودھیا) حاصل کرتے ہیں، انھ کوئی سرکاری امداد نہیں ملتی۔ نییمیت اور پکی آمدنی کے لیے کالج کی پڈایی کی کسوٹی جھوٹھی اور سوتیلے ویوھار پر کھڈی ہے۔

دیش میں لوک ودھیا کی بھل پر کیا جا رہا تصنیف کالج کی ودھیا کی بھل پر ہو رہے تصنیف سے کسی بھی پیمانے پے کم نہیں ٹھہرتا۔ تو پھر کسان یر کرشی کے پروفیسر، بنکر اور ٹیکسٹائل کے انجینیر، مچوارے اور جل ویگیانک، ونواسی اور وں ادھیکاری، اور دیگر تلناتمک کاریگروں کی آمدنی میں اتنا فرق کیوں رکھا گیا ہے

ہر طرح کے علم کی دیش اور سماج کو ضرورت ہے اور ہرترہ کے علم کو واجب دام ملنا چاہیے۔ کسان، کاریگر، آدیواسی، عورتیں، مزدور، چھوٹے، چھوٹے دکاندار، اور نوجوانو کو جو کام آتا ہے اسی کی بل پر انھ پکی اور نییمیت آمدنی ملنی چاہیے۔

کوئی آدمی مجدور نہیں ہوتا، بلکہ کسی نہ کسی علم میں ماہر ہوتا ہے۔ اسے کوئی نہ کوئی کام کرنا آتا ہے۔ جتنے مجدور آج دھاڈی پر کام کر رہے ہیں، وہ کسانی یا کاریگری یا ایسے ہی عنیہ کسی گیاں کو جاننے والے رہے ہیں۔ لیکن انھ انکے گیاں کا کام مہیا کرانے اور اسکا واجب دام دینے کے بدلے سرکاری نظم و نسق انھ سستا مزدور بنانے پر تولی ہویی ہے اور انھ بے علم مانے جانےکی بنیاد مضبوط کر رہی ہے۔ یہ انکا اور انکے علم کا اپمان ہے۔

سرکاری ملازموں کے لیے ویتن ایوگ بناکر سرکاریں بار بار انکی آمدنی کے اضافے کا فیصلہ لیتی ہیں، جبکہ لوک ودھیا کے بل پر جینے والوں کو بزار کے بنتے ماحول کے بیچ اپنی

آمدنی کمانے کے لئے خلا بسہارہ چھوڑ دیتی ہے۔ نتیزا یہ ہے کہ ان دونو کی آمدنی کے بیچ کا فرق بڈتا ہی جا رہا ہے۔ سرکاری ملازم کی کم سے کم آمدنی آج لگبگ ۲۰۰۰۰ مہینہ ہے جب کہ ایک برابر کےکاریگر یا کسان کی مہینے کی آمدنی مشکل سے ۵ سے ٦ ہزار ہو پاتی ہے، اور ایسا ہر مہینے ہوگا یہ تے نہیں۔ یہ تو سراسر انچ نیچ والی ناگریکتا کی نیتی ہے۔ آج کی حالت میں کسی کی بھی آمدنی کم سے کم ۱۰۰۰ روپے ہر دن ہونی چاہیے۔ نجیکراً، ارتھک اُدھریکراً، اور بازاریکراً کی اس یوگ میں اب سبھی گریب ورگوں کی سبسے سہی اور سشکتھ مانگ یہی بنتی ہے کہ ہر پریوار میں سرکاری نوکری جیسی ایک پکی اور نییمیت آمدنی ہونی چاہیے ۔

اسلیے گاؤں گاؤں میں، کسبوں اور چوٹی چوٹی بستیوں میں روجگار دفتر کھولے جانے چاہیے۔ وہاں اس خطہ کے ہر اس ویکتی کا نام اور گیاں

درج ہونا

چاہیے جو پکی اور نییمیت آمدنی چاہتا ہو۔ لوک ودھیا کے بل پر پکی اور نیمیت آمدنی گاؤں اور بستیوں کے لیے ایک نیی آزادی کا پیگام لیکر ایگی۔ سبکو پکی اور لگبگ برابر کی آمدنی کا مطلب ہے دیش کا سارا شرم اور سارا علم کام میں لگ جاےگا۔ دیش کو آگے بدانے کا اسسے تیج اور کوئی راستہ نہیں ہے ۔

اس مانگ کو لیکر لوک ویدھیدھر سماج کو آگے بڈنا ہوگا۔ سرکاروں اور انکے نمایندو سے بات چیت کرکے ایک دستاویز کو پیش کرنا ہوگا اور اپنے حق کو حاصل کرنا ہوگا، دیش میں چنی گیی سرکاروں کو گیے سالوں میں اپنایی گیی نتیوں کے بارے میں گور کرنا ہوگا کہ وہ کہاں تک کارگر ہو پیی ہیں۔ عوام اور سیاستدانو کو مذہب اور جاتیواد کو نکارتے ہواے دیش کے ہتھ میں سوکنا ہوگا ۔ وقت کی یہی مانگ ہے اور سماج میں اسمانتا ہٹانے کا یہی ایک راستہ ہے۔

**మీకు తెలుసా!**

1983 నుంచి 2014 నాటికి 30 నుండి 40 రెట్లు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, 50-100 రెట్లు ప్రజా ప్రతినిధుల జీతాలు పెంచిన ప్రభుత్వం వరి, గోధుమ సేకరణ ధరలు రెట్టింపు మాత్రమే చేసిందని తెలుసా!

\- తటవర్తి నారాయణరావు

వ్యక్తిత్వ వికాసానికి సమాజంలో అందరికి ఉపయోగపడేది జ్ఞానం.

జ్ఞానం సమాజంలోనుంచే ఉద్భవిస్తుంది.

మా సంస్థ గురించి మరియు పాత పత్రికల గురించి చూడవల్సిన
వెబ్ పేజీ : Loka Vidya blogspot vidyaashram
**http : // www.vidyaashram.org/lokavidya_prapancham.html.**
**http : // vidyaashram.org/papers/LJA-Announcement_Telugu.pdf**

ఈ పత్రికలోని వ్యాసాలు యథాతథంగా పునఃప్రచురణ హక్కులు అందరివి.

వ్యాసాలు, ఉద్యమ వార్తలు పంపించవలసిన చిరునామా :
**Loka Vidya Prapancham**
**D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters,**
**Saroornagar (M), R.R. Dist. Telangana- 500 060 Ph : 040-24152155**
**e-mail : tnrkoundinyasa@yahoo.com**

**BOOK - POST PRINTED MATTER**
**1 AUGUST - 2014**

**To**

______________________

______________________

______________________

______________________

Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Behind Shivaganga Theaters, Saroornagar (M), R.R. Dist. - 60
Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, R.R. Dist. Telangana-500 060.